తీన్మార్
తెలుగు దినపత్రిక


# రాహుకాలాన్ని రాహుల్ గెలుస్తారా?

కథఅడ్డం తిరిగిందనలేము కానీ, నల్లేరు మీద నడకలా నరేంద్రమోదీ నడిపిస్తున్న జాతీయ రాజకీయం మలుపు తిరిగింది. ఈ పరిణామం అధికార బిజెపి ఉద్దేశించిందా, లేక అనూహ్యంగానో తొందరపాటు తోనో సంభవించి తాను కూడా దిగ్భ్రాంతి చెందిందా, పర్యవసానాలకు ఏ పక్షం ఎంత మేరకు సిద్ధంగా ఉన్నది వంటి ప్రశ్నల మీద దేశమంతా చర్చ జరుగుతున్నది. ఈ మాత్రం వేడి ఈ మధ్యకాలంలో చూడలేదు. అధికార ప్రతిపక్షాలు ఇంతగా ముఖాముఖీ తలపడిన సన్నివేశం తొమ్మిదేళ్లలో ఎప్పుడు మాత్రం ఎదురయింది? ఇదంతా రాహుల్ గాంధీ వన్ మ్యాన్ షో తప్ప ఇందులో సంఘటిత ప్రతిఘటన ఎక్కడుంది అని అడిగేవాళ్లున్నారు. రాహుల్ వ్యక్తిత్వంలో, వ్యవహార సరళిలో ఇప్పుడు ఎంతో పరిపక్వతను చూడగలుగుతున్నాము. కానీ, అతడు ఒక కీలక, చారిత్రక సంక్షోభ సందర్భంలో సమర్థ నాయకుడిగా ప్రతిపక్షాన్ని నడిపించగలుగుతాడా అన్న సందేహానికి మాత్రం సంతృప్తికరమైన సమాధానం కార్యక్షేత్రంలో ఇంకా లభించవలసే ఉన్నది. కాకపోతే, ప్రస్తుత సందర్భం, అతని గురించిన సానుకూల వాగ్దానాన్ని అందిస్తున్నది. ఇతర పక్షాలన్నిటిని రాజకీయంగా బలహీనపరచి, దర్యాప్తు సంస్థల ద్వారా బాధించి, ఆ పైన చట్టసభలలో సైతం హేళన చేసి కేంద్రంలోని అధికారపార్టీ ఏకస్వామ్యపాలన నడిపిస్తు న్నదన్న విమర్శలు తెలిసినవే. ప్రతిపక్షాలకు ఉనికి మిగలలేదు, వారి మాటలు జనం దగ్గరకు వెళ్లే అవకాశాలు కూడా లేవు. తొమ్మిదేళ్ల కాలంలో హిందీ ఇంగ్లీషు భాషల మీడియా అత్యధికం ఏకపక్షంగానే వ్యవహరిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఐదు నెలల పాటు సాగించిన భారత్ జోడోయాత్రకు కూడా మీడియా నుంచి లభించిన స్పందన అతి స్వల్పం. ఎంతగా అప్రధానం చేసినప్పటికీ, రాహుల్ యాత్రకు ప్రజాదరణ అమితంగా లభించడం, సమాచార ప్రసార సాధనాల పాక్షికతకు ఉన్న పరిమితులను తెలియజేసింది. ప్రజలతో మెలగిన తరువాత, సమకూరిన ఆత్మవిశ్వాసంతో, లోకజ్ఞానంతో రాహుల్ గాంధీ కేంబ్రిడ్జి యూనివర్సిటీతో సహా బ్రిటన్‌లో అనేక చోట్ల సంభాషించారు. భారతదేశంలోని పరిస్థితుల గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆయన విదేశాలలో భారతదేశాన్ని అప్రదిష్టపాలు చేశా రని, జోక్యం చేసుకొమ్మని వారిని అడిగారని విమర్శలు వచ్చాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాహుల్ నుంచి అధికారపక్షం అందుకు క్షమాపణలు కోరింది. ఈ ఘట్టం రావడానికి ముందు అదానీ వివాదం వచ్చింది. అదానికి, ప్రధానికి ఉన్న సంబంధమేమిటని రాహుల్ లోక్‌సభలో అడిగారు. ఒకనాడు అర్భకుడిగా, మేదకుడిగా ముద్రపడిన ఈ నాయకుడు ఇప్పుడు భారత రాజ్యానికి సంబంధించిన ఒక కీలక ప్రశ్న సంధించాడు. తామే ప్రతిపక్షమన్నరీతిలో అధికారపక్షం ఆ ప్రశ్నను అణగార్చివేసింది. ఆ ప్రశ్న వేసినవాడిని సభనుంచి వెలివేయడం తరువాతి ఘట్టమైంది. రాహుల్ చెప్పినట్టు ఆ ఒక్కప్రశ్నే, అతనిని బహిష్కృతుడిని చేసిందా? అదే కనుక అయితే, మాయలఫకీరు ప్రాణం ఆ ప్రశ్నలోనే ఉన్నదేమో? ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ రాజధానిలో పార్టీ కేంద్రకార్యాలయంలో సహచరులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆసక్తికరమైన ఆరోపణలు చేశారు. అభివృద్ధి, దృఢమైన పరిపాలన ఎజెండాను రాజ్యాంగ సంస్థల పునాది మీద ముందుకు తీసుకపోతుండగా, దాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ సంస్థలను అపఖ్యాతి పాలు చేస్తున్నారని, వాటిని కించపరుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ సంస్థలంటే, ఆయన దృష్టిలో సిబిఐ, ఈడీ వంటివి కావు కదా అని అనుమానం కలిగింది. అవినీతిమీద, అవినీతిపరుల మీద విరుచుకుపడుతుంటే సహించలేని, దేశవిదేశీ శక్తులు కుట్రలకు పాల్పడుతున్నాయని ఆయన అన్నారు. సాంకేతికంగా ఈడీ సిబిఐ వంటివి రాజ్యాంగ సంస్థలు కావు. ప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలు మాత్రమే. బహుశా, న్యాయవ్యవస్థను ఉద్దేశించి ఆయన ఆ మాట అని ఉంటారా? రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు గురించి అనేక వ్యాఖ్యలు వినిపిస్తున్నందున అని ఉంటారా? మీడియాతో పాటు సోషల్ మీడియాను కూడా విశృంఖలంగా వినియోగించుకునే వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్న జాతీయ అధికారపక్షం, అందుబాటులో ఉన్న సకల రంగాలను, వ్యవస్థలను తన అధికార స్థిరీకరణకు వినియోగించుకుంటూ వచ్చింది. కేవలం దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాకుండా, న్యాయవ్యవస్థను కూడా పరోక్షంగా అదుపు చేస్తూ వచ్చిందన్న విమర్శలు ఉన్నాయి. గత తొమ్మిదేండ్ల కాలంలో రకరకాల స్థాయిలలో న్యాయస్థానాలు దేశంలో నెలకొని ఉన్న ప్రాబల్య వాతావరణానికి ఒదిగి ఉండే ప్రయత్నమే ఎక్కువగా చేసినట్టు చూస్తాము. చట్టాలు, న్యాయపద్ధతుల మార్గంలోనే ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడం ద్వారా అందుకు అభ్యంతరం చెప్పేవారికి నైతికత లేకుండా చేయవచ్చునన్నది అధికారపక్షం ఆలోచన. పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి శిక్ష, పార్లమెంటు సభ్యత్వానికి అనర్హత విషయంలో, చాలామంది అమాయకంగానూ, అతి తెలివిగానూ కూడా, అంతా చట్టప్రకారమే జరిగింది కదా అన్న వ్యాఖ్యలు చేస్తున్నారు. ఏదో ఎంపిక చేసిన సందర్భంలో కాక, చట్టం, న్యాయం అన్ని సందర్భాలలోనూ, అందరి విషయంలోనూ ఒకేవిధంగా వ్యవహరించాలి. అవమానపరిచే మాటలన్నందుకే ఒక నాయకుడికి రెండేళ్ల శిక్ష విధించే మాట అయితే, వారూ వీరూ అక్కరలేదు, సాక్షాత్తూ ఈ దేశ ప్రధానికే, అదే కారణానికి, అనేక శిక్షలు పడాలి. దేశం ఇప్పుడున్న స్థితి నుంచి బయటపడాలంటే, కేవలం ప్రతిపక్షాల ఐక్యత, పౌరసమాజం అప్రమత్తత మాత్రమే చాలవని, న్యాయవ్యవస్థ క్రియాశీలంగా మారడం కూడా ఆవశ్యకమని సూచనలు వస్తున్నాయి. రాహుల్ గాంధీకి ప్రజల నుంచి, ఇతర ప్రతిపక్షాల నుంచి ఇంతటి మద్దతు దొరకడాన్ని బిజెపి పెద్దలు ఎట్లా అర్థం చేసుకున్నారు? బిజెపి బాధితులందరూ ఒక గూటికి చేరడం తమకు రాజకీయంగా లాభం కలిగిస్తుందని అనుకుంటున్నారా? లేక, అనూహ్యమైన రీతిలో పరిణామాలు సాగడానికి అనవసరంగా తాము దోహదపడ్డామని పశ్చాత్తాపపడుతున్నారా? వారి అంతరంగాలేమిటో చెప్పలేము కానీ, నరేంద్రమోదీ మంగళవారం నాడు చేసిన ప్రసంగంలో ఒక చిన్న క్లూ ఉన్నది. అవినీతిపరులంతా కూడి తన మీద యుద్ధానికి వస్తున్నారని ఆయన పార్టీ శ్రేణులకు చెప్పుకున్నారు. "గట్టిగా పోరాడాలి" అని ఆయన పిలుపు కూడా ఇచ్చారు. ఈ గట్టి పోరు స్వరూప స్వభావాలెట్లా ఉంటాయో రాజకీయ రంగస్థలంలోనే చూడాలి. ఒకటి మాత్రం నిజం, బిజెపి తాను కొద్దిగా కూడా బలహీనపడాలనుకోవడం లేదు, పైగా, మునుపటి కంటె మరింత బలపడాలనుకుంటున్నది.

# బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి పెరుగుతున్న మద్దతు

## కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి

ములుగు, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. పేదింటి బిడ్డ అయిన బడే నాగజ్యోతికి మద్దతుగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛంధంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. కొత్తగూడ, గంగారం గ్రామాలకు చెందిన దాదాపు 50 మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారికి తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంగారం మండలం కోడిశాలమిట్ట గ్రామం నుంచి గుంట బుచ్చిరాములు, చింత కృష్ణారావు, ఈసాల కృష్ణ, సువర్ణపాక సమ్మయ్య, రామకృష్ణ, కుర్సం సురేష్, గుంట నాగేశ్వర్, కుర్సం అశోక్, వట్టం విరభద్రం, చింత కాంతారావు, సొలం నగేష్, మోకాళ్ళ కృష్ణ, గుంట సాగర్, పెనుక పాపారావు, వాసం రమణయ్య, బొర్ర స్వామి బీఆర్ఎస్ లో చేరారు. వేలుబెల్లికి చెందిన మోకాళ్ళ శ్రీనివాస్, మోకాళ్ళ వెంకటేష్, మోకాళ్ళ సాంబయ్య, తోలం రామస్వామి, కొత్త స్వామి, నాలి సుమన్, మోకాళ్ళ రామచంద్ర, శిల్ప, సురేష్, మోకాల రాంబాబు, ధనుసరి రాకేష్, చుంచా బాలరాజు, గుండెబోయిన మహేష్, గుండెబోయిన హరీష్, సర్ప సారమ్మ, కాసిన బోయిన రామచందర్, పెంతల ప్రశాంత్, నాలి విజయ, ధనుసరి శరత్, బంగారి వెంకటేశ్వర్లు, తోలం శ్రీకాంత్, మోకాళ్ళ చంద్రబాబు, సిద్ధవైన పుల్లయ్య, సిద్ధబోయిన జలమయ్య, మురళి లక్ష్మీ, నరసు కీర్తి రాజు, బరిగల రాజు, ఎరుకల మల్లయ్య, చాట్ల కిట్టయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గోవిందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఈర్ప నితిన్, బోయిని అశోక్, పాయం కార్తీక్, మద్దెల సునీల్, చేవ్వ మధు, పాయం రామ్మూర్తి, గొంది మనీష్, సొలం రవితేజ, బోయిని రాజు, పల్లెబోయిన రమేష్, నవీన్, ఈర్ప సాయికుమార్, పల్లెబోయిన నవీన్, ఈక సంజయ్ బీఆర్ఎస్ లో చేరారు. ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం పబ్లిసిటీకే పరిమితమైన సీతక్కకు ఈ సారి ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెబుతామని వారు అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండలం వెలుబల్లిలో స్థానిక ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి మాట్లాడారు. సరిగ్గా నెలరోజుల్లో ములుగుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాబోతున్నారని అన్నారు. సర్వేలన్నీ ములుగులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి గారిదే గెలుపు అని చెబుతున్నాయన్నారు. అలాగే.. ఇక్కడ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా.. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అడవి బిడ్డలకు పోడు పట్టాలిచ్చి భూములపై వారికే హక్కు కల్పించారన్నారని చెప్పారు. రెండు సార్లు ఎమ్మెల్యే అయిన సీతక్క కూడా ఏనాడూ పోడు భూముల సమస్య గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కానీ కేసీఆర్ గారు మాత్రం ఆ సమస్యను పరిష్కరించి చివరకు ఎమ్మెల్యే తల్లిదండ్రులకు కూడా పోడు పట్టాలు అందించారన్నారు. తాను పేదరాలినని ప్రచారం చేసుకునే సీతక్క పేదల గురించి ఆలోచించడం పూర్తిగా మానేసిందని ఆరోపించారు. కానీ ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గారు మాత్రం.. నియోజకవర్గంలోని ఇల్లు లేని పేదలందరికి ఇండ్లు కట్టించి ఇచ్చే వరకు తాను ఇల్లు కట్టుకోనని హామీ ఇచ్చారన్నారు. ములుగులోని ప్రతీ వ్యక్తి తన కుటుంబసభ్యులేనని జ్యోతక్క భావిస్తున్నారని.. అలాంటి నిస్వార్థ, యువ నాయకురాలికి ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమం లో ODCMC చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మనబోయిన వేణు, మండల పార్టీ అధ్యక్షులు, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, కొలిపాక సదానందం, బానోత్ వీరన్న, రమణ రెడ్డి, కంది అనిల్ రెడ్డి, ఢిల్లీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన అభిమానం..

- నా కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు... నా మెజారిటీ కనబడుతుంది
- పాలేరులో నాకు... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఖాయం
- మీ దగ్గర దోచుకున్న డబ్బే మీకు పంచేందుకు కందాల సిద్ధమయ్యాడు
- అవి మీవే...తీసుకొని హస్తానికి ఓట్లు వేయండి
- కూసుమంచి మండలం ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి








పాలేరు, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): నా కళ్ల ముందే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు...నా మెజారిటీ కనబడుతుంది. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, అగ్రహారం, నేలపట్ల, వెంకటాపురం, కోక్యాతండా, లోక్యా తండా, తురకగూడెం, కిష్టాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ డప్పు చప్పుళ్ల, కోలాటం నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమవుతూ వస్తుందని విమర్శించారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో పాలేరులో తాను...రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని జోస్యం చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక సోనియమ్మ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలనగానే బీఆర్ఎస్ పార్టీ నేతలు డబ్బు సంచులతో బయలుదేరారని విమర్శించారు. అదే కోవలో కందాల కూడా డబ్బులతో పాలేరు వాసులను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యాడని విమర్శించారు. అవి మీవే...వాటిని తీసుకొని హస్తానికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్...పాలేరులో కందాల చెంప చెల్లుమనిపించేలా తీర్పుండాలన్నారు. దళితులను, బీసీలను, గిరిజనులతో పాటు అన్ని వర్గాల వారిని మభ్యపెట్టిన హీనుడు కేసీఆర్ అని విమర్శించారు. మహిళలకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, వికలాంగులకు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవిలో ఉన్నవారు, మరికొంత మంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వేగంగా అభివృద్ధి

- ప్రజలు గుండెల నిండా ఆశీర్వదిస్తున్నారు
- నవీన, ఆధునిక పట్టణంగా వనపర్తి రూపుదిద్దుకుంటున్నది
- అభివృద్ధి ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్నది
- వందేళ్ల భవిష్యత్ లక్ష్యంగా వనపర్తి పునాదులు నిర్మించాం
- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ లో మీడియాతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో అనేక ఉన్నత విద్యాసంస్థలను తీసుకువచ్చాం. మరిన్ని విద్యా సంస్థలు తీసుకురాబోతున్నాం. పశువైద్య కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే దానిని ఏర్పాటు చేసి తీరుతాం, విపక్షాలకు విజన్ లేదు, వారికి కనీసం మదిలో కల లేదు, కల్పన కూడా లేదు, జరుగుతున్న అభివృద్ధి ముందుకు తీసుకువెళ్లేందుకు మరోసారి అండగా నిలిచి ఆదరించాలని కోరుతున్నాను. నియోజకవర్గంలో తాగునీరు, సాగుతారు, కరంటు, రహదారులను నిర్మించాం. ముఖ్యమంత్రి ఆశీస్సులతో వనపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెడతాను మీడియా మిత్రులతో మాట్లాడిన అనంతరం జిల్లా కేంద్రంలోని 27 వ వార్డు లో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ, స్థానిక నాయకుల తో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ప్రతినిధి వంగూర్ ప్రమోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, నందిమల్ల అశోక్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతుల పల్లి రాజు, కౌన్సిలర్లు కంచె రవి, పాకనాటి కృష్ణయ్య, జంపన్నా, పుట్ట పాకుల మహేష్, నాగన్న యాదవ్, భాష్య నాయక్, నాయకులు మురళి సాగర్, రవి, బీరయ్య, ఇమ్రాన్, నందిమల్ల సుభాష్, శివ, సంతోష్ కుమార్, ముని కుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మతాండ గ్రామ కాంగ్రెస్, సీపీయం వార్డు మెంబర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరికలు





## - ఆగపల్లి కాంగ్రెస్,బీజేపీల నుండి చేరికలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బీఆర్ఎస్ హవా కొనసాగుతున్నది. రోజురోజుకు పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. మంచాల మండలంలోని ఎల్లమ్మతాండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్లు సపావట్ అనిత, సపావట్ శంకర్, సీపీయం పార్టీకి చెందిన సపావట్ రవికిరణ్, సపావట్ వనిత తో పాటు కాంగ్రెస్, సీపీయం పార్టీలకు చెందిన 100మంది నాయకులు, కార్యకర్తలు, ఆగపల్లి గ్రామం నుండి 40మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపిపి నర్మదా, మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, పీఏసిఎస్ చైర్మన్ పుల్లా రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని అందజేసిన బిర్లా ఐలయ్య



ఆలేరు టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తొలి రోజున శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించార. అందులో ఒకరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య, మరొకరు
స్వతంత్ర పార్టీఅభ్యర్థి మణిపాల్ రెడ్డి ఒక సెట్ ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరారెడ్డికి అందజేశారు.తొలి రోజున రెండు నామినేషన్ పత్రాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ను వీడి 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**

**- ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి**



పెబ్బేరు, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): సుగుర్ పెబ్బేరు మండలం, సుగురు గ్రామానికి చెందిన కొంత మంది బిఅర్ఎస్ పార్టీ కి చెందిన 20 మంది నాయకులు మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరూ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నరసింహనాయుడు, మాజీ అధ్యక్షులు రామలక్ష్మణ్, మందగిరి రాముడు, సాకలి మన్యం, అప్పరాల మన్యం, బోయ శ్రీను, సాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లుట్ల రఘు చేస్తున్న సేవను చూసి పార్టీలో చేరిన ఖదీర్





నేరేడుచర్ల, అక్టోబర్ 03(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల యూత్ లీడర్ ఖదీర్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఖదీర్ మాట్లాడుతూ పిల్లుట్ల రఘు తన ఫౌండేషన్ ద్వారా బడుగు బలహీన వర్గాల పేదలకు అన్ని రకాల సేవ చేయటం చూసి పిల్లుట్ల రఘు విజయానికి తన వంతు సహకరి సహకరిస్తామని ఖదీర్ తన అనుచరులతో సుమారుగా 70 మంది యువ యువకులతో పార్టీలో చేరడం మణి శ్రీ, నందు, సమీర్, బాలాజీ గణేష్ శివ నందు, స్వామి, అభయ్ ప్రణయ్, రాజేష్. భాషా, సమీర్, అలీ, సైదులు నందు రెడ్డి, తదితరులు చేరారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు నాగుల్, నాయకుడు బెల్లంకొండ గోవిందు, రాజేష్, మరియు ఓజోన్ ఫౌండేషన్ సభ్యులు, ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం

**- వారగంటి వెంకటేష్**




దమ్మాయిగూడ, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దమ్మాయిగూడ కౌన్సిలర్ వరగంటి వెంకటేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరో వార్డులోని రామలింగేశ్వర కాలనీలో పోచమ్మ ఆలయంలో పూజ చేసి అనంతరం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ ఎన్నో ఇచ్చిందని తెలంగాణ ఇవ్వడంలో ఎన్ని అవంతరాలు ఎదురైనా కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందని ఇచ్చిన హామీలను పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు రాజారెడ్డి, శ్రీనివాస్, చంద్రన్న, సత్తిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరులో మళ్లీ కాంగ్రెస్ గెలవాలి



పాలేరు, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): పాలేరులో మళ్లీ కాంగ్రెస్ గెలవాలని కూసుమంచి మండల సీనియర్ నాయకుడు అబ్దుల్ షకూర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడిగా తన రాజకీయ అనుభవం తెలియజేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో యువ నాయకుడు అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ద్వారానే సాధ్యమని తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు దేశ రాజకీయాలు జిల్లా అభివృద్ధిలో ఆటంకం కలిగిస్తున్నందున జిల్లాలో సరియైన యువ నాయకుడు ఇప్పటివరకు లేకపోవడం నియోజకవర్గం అభివృద్ధి ఆటంకం కలుగుతుందని. జిల్లాలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ కు ఆయువుపట్టుగా ఉంది. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బాగుంటుందని అన్నారు. కాంగ్రెస్ లో తను అనుభవాన్ని తెలియజేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి దశ రాజకీయాలు 1969 మర్రి చెన్నారెడ్డి హయాంలో తెలంగాణ ఉద్యమం చురుకుగా పాల్గొన్నాను. 1978లో ఇందిరా కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి 1981లో పాలేరు ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తరఫున ప్రచారం చేసి గెలిపించుకున్నారు. సంభాని చంద్రశేఖర రావుకి నమ్మినబంటునిగా అన్ని తానే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో అప్పటి నుండి 1981 నుండి 2004 సంభాని చంద్రశేఖర్ మాజీ మంత్రి గెలుపుకు అన్ని తానే ముందుండి నడిపినారు. సంభాని చంద్రశేఖర్ హయాంలోనే ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా కూడా పని చేశారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణాంతరం కూసుమంచి సెంటర్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపన చేసినారు. అత్యంత ఘనంగా పాలేరు నియోజకవర్గం ప్రజలు కొన్ని సంవత్సరాలు గుర్తుకుండేలా ఆ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఆ కార్యక్రమాన్ని అన్ని తానే చూసుకున్నారు. పాలేరు నియోజకవర్గం సీనియర్ నాయకులతో మంచి పరిచయాలు నియోజకవర్గం మీద మంచి పట్టు ఉండటం పొంగులేటి శ్రీనివాస్ గెలుపు నల్లేరు మీద నడకే, పాలేరు నియోజకవర్గం రిజర్వ్ జనరల్ స్థానమైన 2009 నుండి 2014 సంవత్సరాలలో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట్ రెడ్డి గెలుపులో కూడా తన వంతు పాత్రని పోషించారు. ప్రస్తుతం మళ్లీ కాంగ్రెస్ పార్టీకి గెలువాలన్న కాంక్షతో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఫామ్ తీసుకుంటున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకి అన్ని విధాలుగా సహకరిస్తానని, ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని చెప్పినారు. రాబోయేది కాంగ్రెస్ రాజ్యమని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు కూడా వివరిస్తానని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ లో హెూలియ దాసరులు



పెబ్బేరు, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): హెూలియ దాసరి జిల్లా అధ్యక్షులు దాసరి పెద్ద రాముడు ఆధ్వర్యంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం పెబ్బేరు పట్టణం మరియు గోపాల్ పేట మండలాల నుంచి హెూలియ దాసరి సంఘం నాయకులు సభ్యులు 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దాసరి పెద్ద రాముడు మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియజేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ అత్యధిక భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోనెల సహదేవుడు, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, పెబ్బేరు పట్టణ నాయకులు, గోపాల్ పేట పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి

**- పట్నం ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఖాయం**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి**

**- మన్నెగూడ బిఎమ్ఆర్ సార్ధ కన్వెన్షన్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం**

**- వేలాదిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు**






ఇబ్రహీంపట్నం, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయి అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మునిసిపాలిటీలోని మన్నెగూడ బిఎమ్ఆర్ సార్ధ కన్వెన్షన్ లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, ఎం.కోదండ రెడ్డి, పాశం లక్ష్మీపతి గౌడ్, ఈసి శేఖర్ గౌడ్, మల్ రెడ్డి రామ్ రెడ్డి, కొత్త కురుమ శివకుమార్, తదితర సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి విజయం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అని, ప్రజలను మోసం చేసి పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ని నవంబర్ 30 తర్వాత బొంద పెట్టడం ఖాయం అని సమావేశంలో పాల్గొన్న నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ శనివారం ఉదయం 7:45 నిమిషాలకు గ్రామాలలో దేవాలయాల్లో చర్చిలలో మసీదులలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించాల్సిందిగా కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం, వినీత పాలన కోసం, కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల కోసం మీ ముందుకు వస్తున్న నన్ను హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలంటూ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పెట్టే వరుస షాక్ లతో చతికిల పడుతున్న బిఆర్ఎస్ పార్టీ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో చేరే వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతూంది. యాచారం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చౌదర్ పల్లి మాజీ సర్పంచ్ గౌర నరసింహ, మాజీ ఎంపీటీసీ కొంగర జంగయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల నరసింహ, గొరిగే బీరప్ప పెద్ద కురుమ, కొమ్ము యాదయ్య, రామకృష్ణ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది,దండు మైలారం గ్రామ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిట్టు నరసింహ, కన్నేమోని లింగం యాదవ్ ఆధ్వర్యంలో 100 మంది, రాగన్న గూడెం గ్రామం బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు యువకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ లో చేరిన వారికి మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ యొక్క కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# ఎబివిపి మాల్ నూతన నగర కమిటీ ప్రకటన





యాచారం, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాల్ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రోజు నిర్వహించారు. అనంతరం నూతన నగర కమిటీని ఎన్నిక చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఏర్పడి 75 సంవత్సరాల కాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని అన్నారు. అనంతరం నూతన మాల్ నగర కమిటీ ప్రకటించారు. ఇందులో భాగంగా మల్ నగర కార్యదర్శి గా కేశవుని జగదీష్ గౌడ్, నగర ఉపాధ్యక్షులుగా అర్జున్, బలు, శివ, నగర సంయుక్త కార్యదర్శిగా భాను రఘువ్, నగర ఎస్ఎఫ్డి కన్వీనర్ గా చందు, సోషల్ మీడియా కన్వీనర్ గా వంశీ, ఖేల్ కన్వినర్ గా హనుమంతు, నగర కార్యవర్గ సభ్యులు ఏ చరణ్, గణేష్, నూతన భాద్యతలు ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి పృధ్వీరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతగొని శివ కృష్ణ, సిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మిచ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్దపీట

**- దాస్యం వినయ్ భాస్కర్ సేవలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరిక**



వరంగల్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 62 వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అమలు పరుస్తున్నటువంటి ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. అలాంటి పథకాలే బిఆర్ఎస్ పార్టీని మరొక్కమారు అధికారంలోకి తేనున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత అభివృద్ధి కోసం విద్యారంగంలో, వైద్యరంగంలో, ఐటీ రంగంలో ఎనలేని అభివృద్ధి సాధించిందన్నారు. 62వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి సుధాకర్, అశోక్, రమేష్, రవీందర్, రాజేష్, సునీల్, ఠాగూర్, మధు, రవి, రవీందర్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ కృష్ణ, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, జన్ను జకార్య, రాజ్ కుమార్, రఘురాం, రాజేందర్, శ్రీనివాస్, ప్రభాకర్, పరమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


**- సిపిఎం పార్టీ డిమాండ్**



నేరేడుచర్ల, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): రాత్రి కురిసిన అకాల వర్షంతో నేరేడుచర్ల మండలంలోని వరి పంట నేలపాలు అయినందున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లిశేఖర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయం అరి బండి భవన్లో విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షంతో వేలాది ఎకరాలు వరి పంట నేలపాలు అయిందని, రైతు ఆరుకాలం కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయంలో వర్షం రూపంలో నేలపాలు కావడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో నేలపాలు కావడంతో రైతు దిక్కు తోచని స్థితిలో ఉన్నందున రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి పూర్తిస్థాయిలో పెట్టి నా రైతాంగం అప్పుల పాలు అవుతారని, సాగర్ ఆయకట్టుకు నీళ్ల రాక రైతులు వేల రూపాయలు ఖర్చుపెట్టి బోర్లు బావుల ద్వారా కొద్దిగ గొప్పో వరి పంట ఏస్తే తీరా చేతికి వచ్చే టైం లో వర్షం రూపంలో నేలపాలు కావడం వల్ల రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిపిఎం పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య ,అల్వాల శ్రీధర్, కోదాటి సైదులు, ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి కెసిఆరే సీఎం

- కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దు
- కర్ణాటకలో 5గంటలకు కరెంట్ కే దిక్కులేదు
- సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోను వివరించాలి
- మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



రాజాపేట, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు కావాలంటున్నారని, ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కానున్నారని ఆలేరుమాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం రాజపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజాపేట ప్రాంత ప్రజలు చైతన్యవంతమైన వారు అని ఇక్కడ ఉన్న ప్రజలు 80% వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పల్లెల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని గంధ మల్ల ప్రాజెక్టు వల్ల గ్రామానికి ఇబ్బంది రాకుండా ఉండడానికి 365 రోజులు నీరు పారేటట్టు చేస్తామని, ముఖ్యమంత్రి ఆలేరు సభలో చెప్పడం సంతోషకరమని, కెసిఆర్ మాట అంటే నమ్మకమైన మాటని కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, కర్ణాటకలో అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే 24 గంటలకు కరెంటు, రైతు బంధు, ఆసరా పింఛన్లు నిలిపివేస్తారని, ముఖ్యమంత్రి ప్రకటించిన మేనిఫెస్టో రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ 5 లక్షల బీమా వర్తిస్తుందని మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద 3 వేలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతుబంధు16 వేలకు పెంచినట్లు తెలిపారు. రాజపేట ప్రాంత రైతులు సబండ వర్గాల ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, అరకాల గాల్ రెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్, కటికం స్వామి, బేడీదా వీరేశం, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, చింతల దాస్, రేగు సిద్ధులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, సట్టు తిరుమలేష్, గౌటే లక్ష్మణ్, కొమ్ము పాండు, పాండవుల లక్ష్మణ్, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, బూరుగు నర్సిరెడ్డి, కటకం వెంకటేశం, మైపాల్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బిళ్ళకూరు రాజు, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వరుస ఘటనలతో తల్లడిల్లుతున్న గౌడ కుటుంబాలు

- తాడి చెట్టు పైనుండి నేలరాలిన మూల ఆది నారాయణ
- అక్కడికక్కడే మృతి
- గౌడులు ఇలా చలల్సిందేనా....?
- గాలికొదిలేసిన సేఫ్టీ మోకుల కథ...!
- దిగ్భ్రాంది వ్యక్తం చేసిన జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్
- గౌదుల చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి
- నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శ
- సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పరిటాల డిమాండ్







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): జిల్లాలో వరుస ఘటనలతో తల్లడిల్లుతుంది. ఓ గీతా కార్మికుడు నేలరాలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఆత్మకూర్ (ఎం) మండలం, టి. రేపాక గ్రామానికి చెందిన మూల ఆదినారాయణ అనే గీతా కార్మికుడు కుల వృత్తి లో భాగంగా రోజు వారిగానే ఉదయం వెళ్ళారు. ప్రమాద వశాత్తూ తాడి చెట్టు మీద నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. అనంతరం గ్రామానికి చేరుకుని ఆదినారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌడుల చావులకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎప్పటికీ గౌడులు ఇలా చావల్సిందెనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం కుల



వృత్తిదారులకి సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కట్టు కథ అల్లినట్టు, ఇప్పటి వరకు ఉసు లేకుండా చేసింది. ఆదినారాయణ కుటుంబాన్నీ ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తులు ఇలా తాడి చెట్టు మీద నుండి కింద పడిన గీతా కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. అధికారులు ఆలస్య చేయకుండా ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. జిల్లాలో ఏ గౌడ సొదరుడకి, కుటుంబాలకి సమస్య వచ్చినా, తన దృష్టికి తీసుకవేస్తే పరిష్కార దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు.

# గులాబీ జెండాకు గౌరీదేవిపల్లి ఘన స్వాగతం

- పల్లెనిద్ర, ఎన్నికల ప్రచారం
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్వని





వనపర్తి టౌన్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్వని లు రెవల్లి మండల పరిధిలోని గౌరీదేవి పల్లి గ్రామానికి వెళ్లిన సందర్భంలో గ్రామ ప్రజలు డప్పులు, బాణా సంచా, బొడ్డేమ్మ లతో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం రాత్రి గౌరీదేవిపల్లి గ్రామంలో వారు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసారు. 2014 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి అయిన ఎక్కడ నిరాశ చెందకుండా అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరును అందించిన తరువాతనే 2018 ఎన్నికల్లో నామినేషన్ వేయడం జరిగిందని, భారీ మెజారిటీతో గెలిపించడం వల్లనే మంత్రి అయ్యారని దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయం రంగం ను అభివృద్ధి చేసి రైతన్నలకు అండగా నిలిచారన్నారు. మీలో ఒకడిలా ఉండే మీ కుటుంబ సభ్యుడు బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో పోలీసులు కావాతు







రాజాపేట, నవంబర్ 03(తీన్మార్ న్యూస్):.ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శనివారం మండల కేంద్రంలో రాజాపేట పోలీసుల ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్య ఆత్మక మైన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య మండల కేంద్రంలో కవాతు నిర్వహించినట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి మీ వెంట మా అడుగులు

- మహిళలంతా మంత్రి నిరంజన్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం
- టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పార్టీలో చేరికలు
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, సెప్టెంబర్ 03(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంతో పాటు వనపర్తి నియోజకవర్గం పరిధిలో జరిగిన అభివృద్ధిని చూసి మేమంతా భాగస్వామ్యం కావాలని మీ వెంట మా అడుగులు ఎల్లప్పుడూ ఉంటాయని, మిమ్మల్ని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని మహిళలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో టైలర్స్ అసోసియేషన్ మహిళలు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఈ శాసనసభ ఎన్నికల్లో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ భారీ మెజార్టీ గెలుపు కోసం మా వంతు కృషి చేస్తామన్నారు. వనపర్తి పట్టణంలో ఉన్న మహిళలల ఓట్లు నిరంజన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేపిస్తామని రేపు జరగబోయే అభివృద్ధిలో పాలుపంచుకుంటామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, వనపర్తి జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ డైరెక్టర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జనుంపల్లి బీచుపల్లి యాదవ్, సీనియర్ నాయకుడు కోళ్ల వెంకటేష్, రవి చారి, తదితరులు పాల్గొన్నారు.

# అపనే తండా అపనే ర్యాజం చేసింది తెలంగాణ ప్రభుత్వం

- తెలంగాణ ఏపార్టు తరువాత తండాల రూపురేఖలు మార్చాం
- వలసలు వాపస్ వచ్చాయి
- మంత్రి సమక్షంలో బికె తండాకు చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు చేరిక
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు నాయక్ ఆధ్వర్యంలో మర్రికుంట బికె తండా కు చెందిన 30 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అపనే తండా అపనే ర్యాజం అనేది వచ్చినప్పుడు తాండలు పూర్తి స్థాయి లో అభివృద్ధి చెందుతాయని సీఎం కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో చాలా వరకు తాండలను గ్రామ పంచాయతీ లుగా మార్చారు. దీనితో తండాకు కావల్సిన అభివృద్ధి, మౌలిక వసతులను తండా ప్రజలందరు మాట్లాడుకుని వేగంగా అభివృద్ధి పనులను చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాల తమ పాలనలో తండా ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని ఉద్యమ కాలంలో తండా లో తిరుగుతున్న సమయంలో అన్ని ఇండ్లు తాళం వేసి పండు ముసలి వాళ్ళు చిన్న పిల్లలతో ఉండేవారు నడిఈడు వయసు వాళ్లు ఉన్న తాండలు వాళ్ల తల్లిదండ్రులు, పిల్లలను వదిలి పెట్టి బొంబాయి, హైదరాబాద్ వంటి మహా నగరాలకు వలసలు వెళ్ళేవారని మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడం, తాండలు ఎత్తు ప్రాతంలో ఉన్న నేపథ్యంలో మినీ లిఫ్టు లను ఏపార్టు చేయడం వల్ల వాళ్లకు ఉన్నతం భూమిలో వ్యవసాయం చేసుకుంటూ అందరు కలిసి మెలిసి ఉన్నారని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ప్రతినిధి వంగూర్ ప్రమోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతుల పల్లి రాజు, కౌన్సిలర్లు కంచె రవి, పాకనాటి కృష్ణయ్య, జంపన్నా, పుట్ట పాకుల మహేష్, నాగన్న యాదవ్, భాష్య నాయక్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, నందిమల్ల అశోక్, నాయకులు మురళి సాగర్, రవి, బీరయ్య, ఇమ్రాన్, నందిమల్ల సుభాష్, సంతోష్ కుమార్, ముని కుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలి

- అప్పారెడ్డి పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం, షాపూర్ గ్రామంలో పల్లె నిద్ర
- మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష





వనపర్తి టౌన్, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష అన్నారు. శుక్రవారం ఉదయం ఖిల్లా ఘనపురం మండలం అప్పారెడ్డి పల్లి గ్రామంలో, షాపూర్ గ్రామంలో రాత్రి పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్ని ఎన్నికల ప్రచారంను వేర్వేరుగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రతి గడప గడపకు వెళ్లి నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ, కష్టం చేసి ప్రజలకు చేరువలో ఉన్న నాయకుడిని ప్రజలు విస్మరించరని అందుకు నిదర్శనం 2018 ఎన్నికలు అని వనపర్తి చరిత్రలోనే అత్యధిక మెజారిటీ ని ఇవ్వడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ప్రజలు ఎంత మెజారిటీ ని ఇచ్చారో అంతే వేగంగా అభివృద్ధి చేసి చూపించాడని మరొకసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని అందిస్తే మరింత అభివృద్ధి కి అనుక్షణం మంత్రి నిరంజన్ రెడ్డి పని చేస్తారని ఆమె వివరించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, నాయకులు కృష్ణయ్య, పురెందర్ రెడ్డి, శరత్ కుమార్, సౌమ్య నాయక్, నారాయణ దాస్ కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అభినందన సభ

- నూతన గ్రామపంచాయితీ ఏర్పాటు కృతజ్ఞతలు తెలిపిన కొత్తపల్లి గ్రామస్తులు



గోరికొత్తపల్లి, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఇంటింటా ప్రచారంలో భాగంగా భారస ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుక్రవారం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రచారం చేయడం జరిగింది. ఇందులో భాగంగా గోరికొత్తపల్లి మండలంలో కొత్తపల్లి గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజల ప్రజల తరుపున అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగంపెల్లి శ్వేతారాజు మరియు గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ యూత్ నాయకులు జవ్వాజి రమేష్, ఇతర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# కదం తొక్కిన ప్రజానీకం

- వరదల తరలి వచ్చిన వనపర్తి మండల ప్రజలు, మేఘారెడ్డి అభిమానులు
- దద్దరిల్లిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం
- అభివృద్ధి పేరిట అంతా దోపిడి
- తులసి చెట్టుని నీళ్లు పోస్తే తుమ్మ చెట్టై గుచ్చుతుంది
- తుడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి విశేష స్పందన లభించింది. వేలాదిగా వనపర్తి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మేఘారెడ్డి అభిమానులు సమావేశానికి స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మేఘా రెడ్డి మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో డిపాజిట్ కోల్పోయిన ప్రస్తుత ఎమ్మెల్యే 2014 ఎన్నికల్లోను ఓటమిపాలయ్యాడని తన రక్తం ధార పోసి కాలువలు నిర్మాణం చేపడితే 2018 ఎన్నికల్లో ప్రజలు ఆయనకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధికి పాల్పడాల్సిన మంత్రి భూకబ్జాలకు పాల్పడ్డారని అల్లంపూర్, పెబ్బేరు సంత వనపర్తి రాజా దేవాదాయ



భూములు పెద్దమందడి మోజర్ల పానగల్ మండలంలో తన ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకొని. ప్రజాధనాన్ని నిలువునా దోచుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. 2018 ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి రెండు ముసలేద్దుల్లా ఉన్నారని వారిని ఓడిస్తే తప్ప వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందదని చెప్పిన నిరంజన్ రెడ్డి నేడు అభివృద్ధి పథం పేరుతో అంతా అవినీతి పాలన కొనసాగిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిరుపేద ప్రజలకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆయన గుర్తు చేశారు. గతంలో ఉన్న రెండు ముసలేద్దుల సరసన ఈయన కూడా చేరిపోయాడని ఇకముందు ఈ మూడు ముసలేద్దులను ఇంటికి పంపించాల్సిందేనని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేలలో తన పేరు ముందుందని. చిన్నారెడ్డి తనకున్న పలుకుబడితో చివరి నిమిషంలో తన పేరు రాయించుకున్నాడన్నారు. అధిష్టానం ప్రస్తుతం పునరాలోచన చేస్తుందని ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాల అమలులో మొట్టమొదటగా రెండు లక్షల ఉద్యోగాలను నియమిస్తుంది అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు 15వేల పెట్టుబడి సహాయం, కౌలు రైతులకు ఎకరాకు 12 వేల రూపాయల పెట్టుబడి సహాయం, మహిళలకు 2,500 నెలకు ఆర్థిక సహాయం, వృద్ధులకు వితంతువులకు నాలుగువేల పింఛన్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళా విద్యార్థులకు స్కూటీల పంపిణీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మీరు నన్ను దీవించి అసెంబ్లీకి పంపితే మీ కొడుకునై, మీ అన్ననై, మీ బిడ్డనై, ఐదేళ్లు మీ సేవ చేసుకుంటానని ఎక్కడ ఏమాత్రం అవినీతికి పాల్పడిన తనను ఇదే చౌరస్తాలో రాళ్లతో కొట్టి చంపాలన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓట్లేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీ లకు చెందిన 225 కాంగ్రెస్





పార్టీ లో చేరారు. వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు రమేష్, గణపురం మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, ఖిల్లా గణపురం మండల రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకట్రావు, ఖిల్లా గణపురం మండలం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, మానాజిపేట్ సర్పంచ్ సతీష్, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్య శీలా రెడ్డి, పాపిరెడ్డి నాయకులు కార్యకర్తలు యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిరెడ్డి మంచి బాటలో నడుద్దామని స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లో భారీ చేరికలు





యాచారం, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): యాచారం మండలం లో బిఆర్ఎస్ పార్టీలోకి చేరే వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. కుర్మిద్ద గ్రామం నుండి 200మంది ముదిరాజ్ సంఘ పెద్దలు కాంగ్రెస్, వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాల్ గ్రామం నుండి 100 మంది కాంగ్రెస్, వివిధ పార్టీల నుండీ, కొత్తపల్లి గ్రామం నుండి 80 మంది రజక సంఘం పెద్దలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

### ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్

ములుగు, నవంబర్ 03 (తీన్మార్ న్యూస్): 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్ లను దాఖలు చేసినప్పుడు ఆర్వో ప్రతి డాక్యుమెంట్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ములుగు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంను
జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం లతో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితా లను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో చెప్పాల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపి, అభ్యర్థి పోటి చేసే పార్టీ గుర్తులను తెలియజేశార లేదా, మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలని, నామినేషన్ స్వీకరణ



అనంతరం స్క్రూటినీకి సంబందించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. నామినేషన్ నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, డిఎస్ వెంకన్న, ఆర్డీవో కే సత్యపాల్ రెడ్డి, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలవాలని నాయకుల పూజలు



ఆలేరు టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలవాలని, బిజెపి ఆలేరు మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర ఆధ్వర్యంలో సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు అంకం రాజు, అంకిరెడ్డి శ్రీనివాసు, శక్తి కేంద్ర ఇంచార్జ్ తేరాల శంకర్, సీనియర్ నాయకులు ములుగు రాజు, మాసాపేట రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, యువమోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ వాసం కిషోర్ భూత్ అధ్యక్షులు గడ్డం సందీప్, అంకం శ్రీనివాస్, చోప్పరి శేఖర్, చిరంజి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బోయిని కేశవులు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సాయిచరణ్ రెడ్డి



వనపర్తి టౌన్, నవంబర్ 03(తీన్మార్ న్యూస్): ఖిల్లా ఘనపూర్ మండలం, మామిడిమాడ గ్రామానికి చెందిన బోయిని కేశవులు ఇటీవల ట్రాక్టర్ ప్రమాదానికి గురికావడం వల్ల తీవ్రంగా గాయపడ్డారు.
కేశవులు హాస్పిటల్ ఖర్చులకి ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువనేత మన ఖిల్లా ఘనపూర్ ముద్దుబిడ్డ సాయిచరణ్ రెడ్డిహొఅతన్ని పరామర్శించి రూ. 5000/- రూపాయలు ఆర్థిక సహాయంహొఅందజేశారు. మండల రైతు బంధు
సమితి అధ్యక్షులు వెంకటరావు తన వంతు సాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఫాయాజ్, శేకరయ, మహేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పునరవాస ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీపీ



విఆర్ పురం : మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో ఒడ్డుగూడెం కాలనీ ధర్మ తాల గూడెం గొల్లగూడెం గ్రామాలలో చేస్తున్న పునరవాస ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీపీ కారం లక్ష్మి సిపిఎం పార్టీ బృందం సర్వే చేస్తున్న అధికారులను సర్వే చేసే విధా నాన్ని అడిగి తెలుసు కున్నారు వారు మాట్లాడుతూ సర్వే చేసే విధానాన్ని తప్పు పట్టారు సర్వే చేసేటప్పుడు ఇంటి పొడవు వెడల్పులు మాత్రమే చూస్తున్నారు కానీ ఆ ఇంట్లో ఉన్న గోడలు సిమెంట్ చేసినవా మట్టితో చేసినవా కూడా కనీసం చూడడం లేదు అంతేకాకుండా ఇంటి చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడలను ఇంటి ఆరుబయట చేసిన సిమెంట్ వాకిలిని కూడా చూడటం లేదనీ విమర్శించారు ఒకవేళ ఇంటి యజమానులు అభ్యంతరం పెట్టిన పట్టించుకునే ఓపిక కూడా సర్వేచేసే అధికారులకు లేదని వాపోయారు సర్వే చేసేటప్పుడు గోడల నాణ్యతను కూడా చూడాలని అసలు వాటి మందం ఎంతలో ఉందో కూడా చూసి నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు
అంతేకా కుండా సంవత్సరంలో మూడు నాలుగు సార్లు వచ్చిన వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన ఇళ్లకు కూడా సర్వే చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని ఎక్కడ ఏ నిర్వాసితులు కూడా ఇబ్బంది పడకుండా చూడాలని ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూ ఇక్కడే ఉన్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని సర్వే చేయాలని పోలవరం ప్రాజెక్టు వల్ల తాము నష్టపోయినపర్వ లేదు

# టెక్నీషియన్ పోస్టుల భర్తీలో ఇష్టారాజ్యం!

ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ఇష్టారాజ్యం నడుస్తోంది. 2008లో అప్పటి వైఎస్ సర్కారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 108లో మరిన్ని మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎమర్జెన్సీ మెడికల్ ఇన్సర్వీస్ పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లొమా కోర్సులకు శ్రీకారం చుట్టింది. పీజీ డిప్లొమా కోర్సును పూర్తి చేసిన వారిని ఎమర్జెన్సీ మెడికల్ పోస్టులకు రిక్రూట్మెంట్ చేసింది. తాజాగా జిజిహెచ్లో చేపట్టిన మెడికల్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇన్సర్వీస్ పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లొమా పూర్తి చేసిన వారిని విస్మరించడం చర్చనీయాంశంగా మారింది. బిఎస్సి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (డిగ్రీతరహా) కోర్సు పూర్తి చేసిన వారిని అర్హులుగా నిర్ణయించి, పీజీలను విస్మరించడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది జిల్లా ప్రభుత్వవైద్య కళాశాలలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఊపందుకుంది. ఇటీవల కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో మూడు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 40 మంది టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో 13 మంది పీజీ డిప్లొమా చేసిన దరఖాస్తుదారులు ఉన్నట్లు సమాచారం. 2013 సంవత్సరంలో 108 సేవల విభాగంలో సీనియర్లు గుర్తింపు పొంది, ఎంట్రన్స్ టెస్ట్లో ఉత్తీర్ణత సాధించిన వారిని పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులకు ప్రభుత్వం తరుపున ఎంపికైన వారిని విస్మరించడం ఎంత వరకు సమంజమనే విమర్శలు ఉన్నాయి. పీజీలను విస్మరించి బిఎస్సి ఇఎంటి చేసిన వారిని అర్హులుగా నిర్ణయించమేమిటనే ప్రశ్న వినిపిస్తోంది. 2022 నవంబర్లో విజయనగరం



జిల్లాలో కొత్తగైడ్ లైన్స్ ప్రకారం పోస్టుల భర్తీ నడిచినట్లు పీజీ డిప్లొమా ఉద్యోగార్థులు వాపోతున్నారు. గైడ్లెన్స్ అప్డేట్ గాకుండా ఇష్టానుసారంగా వ్యవ హరించమేమిటనే వాదన వినిపిస్తోంది. 2022 ఆగస్టులో రాష్ట్రంలోని 10 పాత వైద్య కళాశాలలకు మూడు పోస్టుల చొప్పున 64 టెక్నీషియన్ పోస్టులను భర్తీ ప్రక్రియ నడిచింది. 61 పోస్టులను భర్తీ చేసినట్లు సమాచారం. మిగిలిన మూడు పోస్టులు ముఖ్యమంత్రి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందినవి కావడం గమనార్హం. 2022 ఆగస్టులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టింగులను భర్తీ చేయాల్సి ఉంది. కానీ 2023 మార్చిలో ఆగమేఘాల మీద నోటిఫికేషన్ విడుదల చేసి ఇష్టారాజ్యంగా టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడమేమినే ప్రశ్న వినిపిస్తోంది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల రిక్రూట్మెంట్లో పీజీ డిప్లొమా, బిఎస్సి ఇఎంటిలకు సమాన అవకాశాలు కల్పించిన అనంతరం మెరిట్ ఆధారంగా రిక్రూట్మెంట్ నిర్వహించాలనే వాదన వినిపిస్తోంది.

# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్ప్లాన్ ముసాయిదాపై చర్చ జరగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.
వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు.

# నాణ్యమైన సేవలను అందించాలి

కడప :ప్రభుత్వ అధికారుల పనితీరు బాగుంటేనే పాలన కూడా సంతృప్త స్థాయిలో సాగుతుందని నాణ్యమైన సేవలను అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలను ఆదేశించారుతాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత. ప్రాధాన్యతతో ప్రారంభించనున్న 'జగనన్నకు చెబుదాం', స్పందన అర్జీలు, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్షించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమనికి కలెక్టరేట్లోని వీసీ హాలు నుంచి కలెక్టర్ వి.విజరు రామరాజు తోపాట ఎస్పి అన్బు రాజన్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం విసి హాలులో హాజరైన అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయా లన్నారు.
'జగనన్నకు చేబుదాం' కార్యక్రమాన్ని జిల్లాలో విజయ వంతం చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ఏకకాల సమయంలోనే ప్రజల నుండి వినతిని స్వీకరించడం, అందుకు సంబంధించిన ఆమోదయోగ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించడం లేదా ఆమోదించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ సంస్థకు బకాయిల భారం



జగిత్యాల : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు జగిత్యాల జిల్లాలో బకాయిలు గుదిబండగా మారాయి. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఎన్‌పీడీసీఎల్‌లో బకాయిల భారంతో నిర్వహణ కష్టతరమవుతోంది. ఇందులో పరిశ్రమలు, ప్రభుత్వ శాఖల ద్వారా చెల్లించాల్సిన బకాయిలు అధికంగా ఉన్నాయి. ఎన్నిసార్లు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించినా ప్రభుత్వసంస్థల నుంచి అంతంతమాత్రంగానే వసూళ్లు అవుతున్నాయి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 5,08,815 మంది విద్యుత్ వినియోగదారులున్నారు. ఇందులో గృహ కనెక్షన్లు 3,23,712, గృహేతర కనెక్షన్లు 37,594 మంది, పరిశ్రమలు 2,813, పత్తి పరిశ్రమలు 1,212, వ్యవసాయ కనెక్షన్లు 1,34,473, పబ్లిక్ లైటింగ్ 6,110, సాధారణ కనెక్షన్లు 1,805, తాత్కాలిక కనెక్షన్లు 135 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 132/133 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు 8, 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు 116 ద్వారా విద్యుత్ సరాఫరా జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా 23,326 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేస్తున్నాయి. జగిత్యాల విద్యుత్ సర్కిల్ పరిధిలో రూ. 79.64 కోట్లు బిల్లుల బకాయిలున్నాయి. ఇందులో గృహ వినియోగదారుల బకాయిలు రూ. 11.10 కోట్లు, గృహేతర కనెక్షన్ల బకాయిలు రూ. 4.85 కోట్లు, పరిశ్రమల బకాయిలు రూ. 71.14 లక్షలు, వ్యవసాయ బకాయిలు రూ. 2.44 కోట్లు, పబ్లిక్ లైటింగ్ రూ. 5.76 కోట్లు, సాధారణ కనెక్షన్ల బకాయిలు రూ. 1.67 కోట్లు ఉన్నాయి. కాలనీ లైటింగ్, ఎలక్ట్రిక్ కో ఆపరేటివ్ సొసైటీ, రైల్వే ట్రాక్షన్ తదితర వాటికి చెందిన హెచ్‌టీ కనెక్షన్ల బకాయిలు రూ. 53.40 కోట్లు ఉన్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ సంస్థలకు చెందిన విద్యుత్ బకాయిలు రూ. 57.08 కోట్లు ఉన్నాయి. ఇందులో రెవెన్యూ కార్యాలయాల బకాయిలు రూ. 42.68 లక్షలు, విద్యాసంస్థలు రూ. 1.03 కోట్లు, మోడల్‌స్కూల్స్ రూ. 9.99 లక్షలు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు రూ. 85 వేలు, వ్యవసాయ మార్కెట్‌లు ఏడు వేలు, రైతు వేదికలు రూ. 3.22 లక్షలు, హౌజింగ్ (డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం) రూ. 5.37 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రులు రూ. 22.66 లక్షలున్నాయి. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూ. 85.25 లక్షలు, నర్సింగ్ కళాశాల రూ. 2.65 లక్షలు, పోలీస్ స్టేషన్స్ రూ. 10.72 లక్షలు, పోలీస్ క్వార్టర్స్ రూ. 67.47 లక్షలు, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ రూ. 3.31 లక్షలు, ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ ఫైబర్ గ్రిడ్ రూ. 1.62 లక్షలు, మండల పరిషత్‌లు రూ. 6.72 లక్షలు విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. జిల్లాలోని గ్రామ పంచాయతీలు రూ. 1.01 కోట్లు, నీటి పారుదల సంస్థ రూ. 26.71 కోట్లు, వాటర్ గ్రిడ్ రూ. 13.99 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టు రూ. 11.73 కోట్లు విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది.

# కలగానే మిగిలిన స్టేడియం నిర్మాణం




నర్సాపూర్ : నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించినా స్థలం విషయంలో స్పష్టత లేకపోవడంతో పనులు ప్రారంభంకావడం లేదు. నర్సాపూర్‌లో జూనియర్ కళా శాల మైదానంలోనే పట్టణవాసులు క్రీడలు ఆడుతుంటారు. సునీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్కడే స్టేడియం నిర్మించాలని నిధులు మంజూరు చేయించారు. రూ. 60 లక్షలతో నిర్మాణం చేపట్టడానికి 2013 డిసెంబరులో అప్పటి క్రీడాశాఖ మంత్రి శ్రీదర్‌బాబు శంకుస్థాపన చేశారు. కానీ పనులు కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ వచ్చిన తరువాత ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తొలివిడత ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్టేడియం నిర్మాణానికి రూ. 2కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు కూడా నిర్మాణం ప్రారంభం కాలేదు. 2020లో సీఎం కేసీఆర్ నర్సాపూర్ పర్యటనలో మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు స్పెషల్ ఫండ్ కేటాయించారు. ఈ నిధుల్లో రూ. 2కోట్లు స్టేడియం కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్పెషల్ ఫండ్ నిధులతో చేపట్టిన వివిధ పనులు ప్రారంభం కాగా స్టేడియం నిర్మాణం మాత్రం ఎటూ తేలడం లేదు. స్టేడియం నిర్మాణానికి జూనియర్ కాలేజీ మైదానం సరిపోదని పేర్కొంటూ అధికారులు వెనకాడుతున్నారని తెలుస్తున్నది. గతంలో రెండుసార్లు నిధులు కేటాయించినప్పుడు లేనిది ప్రస్తుతం స్థలం సరిపోదని పేర్కొనడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. మరోచోట అనువైన స్థలం కేటాయించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. రెండ్రోజుల క్రితం కలెక్టర్ రాజర్షిషా నర్సాపూర్‌లో అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షలోనూ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ త్వరగా పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. జూనియర్ కాలేజీ ప్రాంగణంలో కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆడిటోరియంను క్రీడాకారులు ఇండోర్ స్టేడియంగా వినియోగించుకునేవారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మిస్తామని చెప్పి రెండేళ్ల క్రితం ఆడిటోరియాన్ని కూల్చివేశారు. ఆ తరువాత ఇండోర్ స్టేడియం నిర్మాణం మరుగునపడింది. దీంతో అప్పటివరకు ఇండోర్ ఆటలు ఆడుకునేందుకు ఉన్న భవనం కూడా లేకుండా పోయింది.

# రేషన్ షాపులకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి



మెదక్, : మండలస్థాయి స్టాక్ పాయింట్ల ద్వారా చౌకధరల దుకాణాలకు సరఫరా చేసే బియ్యం నాణ్యమైనదిగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసతో కలిసి మండలస్థాయి గోదాం ఇన్‌చార్జిలు, పౌర సరఫరాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని 7మండలస్థాయి స్టాక్ పాయింట్ల ద్వారా రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా జరుగుతుందని, అందువల్ల స్టాక్ పాయింట్లలో నాణ్యమైన బియ్యాన్ని నిల్వ ఉంచాలని సూచించారు. ప్రతీ రికార్డు, అకౌంట్లను సక్రమంగా నిర్వహించాలని, నిల్వ స్టాక్‌కు సంబంధించి రిజిస్టర్‌లో ఎలాంటి తేడా రాకుండా చూడాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసే వరకు కొనుగోలు కేంద్రాల్లో గోనెసంచుల కొరత లేకుండా చూడాలన్నారు. గోదాముల్లో పని చేసే సిబ్బందికి, హమాలీలకు సత్వరమే డబ్బు చెల్లింపులు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, సాధిక్, స్టాక్ పాయింట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# పందిరిసాగుతో లాభాలు



నంగునూరు : తక్కువ నీటితో ఎక్కువ పంట సాగుచేస్తూ అధిక దిగుబడి పొందేందుకు పందిరిసాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ విధానం ద్వారా కూరగాయలను సాగు చేయడంలో నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామం ముందు వరుసలో ఉంది. మండలవ్యాప్తంగా చాలామంది రైతులు వరిపైనే దృష్టిసారిస్తే వెంకటాపూర్ గ్రామరైతులు మాత్రం వివిధ రకాల కూరగాయలు సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఆకుకూరలు టమాటా పండిస్తే వడగండ్ల వర్షంతో దెబ్బతినే అవకాశం ఉండడంతో సొరకాయ, బీరకాయ, కాకరకాయ సాగుచేస్తూ లాభాలు పొందుతున్నారు. పందిరిసాగుతో వడగండ్లు, గాలివాన నుంచి తట్టుకుని పంట ఉత్పత్తులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. డ్రిప్ విధానంలో కూరగాయలు సాగు చేయడం వల్ల రైతులకు నీటి పొదుపుతో పాటు ఆదాయం కూడా ఎక్కువగా వస్తుంది. వరి,ఇతర పంటలకు నీరు ఎక్కువగా అవసరం. ఎకరం వరికి అవసరమైన నీరు..అదే కూరగాయల పంటలకు నాలుగెకరాలకు సరిపోతుంది. ప్రతీ రోజు కూరగాయలను మార్కెటింగ్ చేయడంతో లాభాలు సైతం ఎక్కువగా ఉన్నాయి. వెంకటాపూర్‌లో 520 మంది రైతులు వివిధ పంటలు, తోటలను సాగుచేస్తున్నారు. అందులో 30 ఎకరాల వరకు మామిడి తోట, మరో 32 ఎకరాల్లో నీలగిరి తోట, 400 ఎకరాల్లో వరి, 196 ఎకరాల్లో కూరగాయల పంటలు సాగుచేస్తున్నారు. అధిక ఆదాయానిచ్చే పందిరిసాగు 30 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. పందిరిసాగులో భాగంగా సోర, కాకర, బీరకాయలు పండిస్తున్నారు.

# ఇష్టారీతిన చార్జీలు వసూలు చేస్తున్న ఆసుపత్రులు



ఖమ్మం:ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే చాలు.. రోజువారీ బిల్లుల రూపంలో రోగుల జేబులకు చిల్లులు పొడిచే ఆసుపత్రి యాజమాన్యాలు.. ఆ రోగులకు చెల్లించిన నగదు, తది తర వివరాలను కేవలం తెల్లకాగితంపై రాసి ఇస్తున్నాయి. అయితే ఇలా తెల్ల కాగితాలపై బిల్లులు వేయడంలో పలు కారణాలు కనిపిస్తున్నాయి. తమ ఆసుపత్రికి తగ్గట్టుగా చిన్నపాటి వైద్యం మొదలు.. పెద్ద శస్త్రచికిత్సల వరకు బిల్లులు వేస్తుంటారు నిర్వాహకులు. ఈ క్రమంలో దాదాపు అన్ని ఫీజుల చెల్లింపులు చిన్నపాటి స్లిప్పుల మీదే చక్కబెడుతుంటారు. చివరకు రోగులు డిశ్చార్జి అయ్యే సమయంలో తొలుత అప్పటి వరకు పొందిన వైద్యసేవలు, టెస్టులు, మందుల ఫీజుల వివరాలను తెల్లకాగితాలపై రాస్తారు. అప్పటివరకు చెల్లించిన నగదు, ఇంకా చెల్లించాల్సిన ఇంత అని పేర్కొంటారు. ఇదంతా ఆయా ఆసుపత్రుల వారు తాము సంపాదించే నగదు లెక్కలు బయటకు రాకుండా ఉండేందుకేన చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వారు వేసిన బిల్లులు తమ ఆసుపత్రి లెటర్‌హెడ్‌పై ఇస్తే ఆ తర్వాత రోగుల నుంచి ఫిర్యాదులు వెళ్లి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయన్న భావనలో బిల్లు బాగోతం అంతా తెల్లకాగితంపైనే చక్కబెడుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఎవరైనా ఆసుపత్రిలో చికిత్స అనంతరం తమకు ఇన్సూరెన్స క్లెయిమ్ చేసుకునేందుకు బిల్లులు కావాలని అడిగితే.. బయట చేయించుకుని వస్తే దానిపై ఆసుపత్రి స్టాంప్ వేసి సంతకాలు చేసి ఇస్తామని చెబుతున్నారు. ఈ క్రమంలో వందలమంది రోగులు ప్రైవేటు నెట్ సెంటర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. కొన్ని ఆసుపత్రుల వారు అయితే తమకు దగ్గర్లోని ప్రైవేటు నెట్ సెంటర్లు, జిరాక్సు సెంటర్ల వారి వద్దకు పంపుతున్నారు. ఈ క్రమంలోనే నకిలీ బిల్లులు కూడా తయారుచేయించే వెసులుబాటును ఆసుపత్రులు వారే కల్పిస్తున్నట్టు తెలుస్తోంది. రోగులు కూడా ఇన్సూరెన్స కంపెనీ నుంచి తాము చెల్లించిన మొత్తం బిల్లుకు అదనంగా పొందొచ్చన్న అత్యాశతో అదనంగా బిల్లులు చేయించుకుని ఆసుపత్రుల్లోని కిందిస్థాయి సిబ్బందిని సంప్రదిస్తూ స్టాంపులు, సంతకాల తతంగాన్ని చేయించుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే అదునుగా భావిస్తున్న ఆయా ఆసుపత్రుల సిబ్బంది.. రోగుల నుంచి అందినకాడికి దండుకుంటున్నారని సమాచారం. కొందరైతే ఆసుపత్రుల్లో చికిత్స పొందకపోయినా ఇన్సూరెన్స కోసం నకిలీ బిల్లులు సృష్టిస్తూ.. వచ్చిన ఇన్సూరెన్స్‌లో సగం వరకు కమీషనగా తీసుకుంటున్నారని, ఇందుకోసం ముందే ఒప్పందాలు చేసుకుంటున్నారని, ఒకవేళ ఇలాంటి బిల్లులు దొరికిన సందర్భంలో తమకేమి తెలియదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స దందా సాగించడానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారుల అలసత్వమే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం తనిఖీలు చేసి.. ఆయా ఆసుపత్రుల రికార్డులు క్షుణ్ణంగా పరిశీలిస్తే ఇలాంటి వాటికి అవకాశం ఉండదన్న వాదన వినిపిస్తోంది. అసలు ఆసుపత్రుల వారు ఎంతెంత బిల్లులు వేస్తున్నారనే అంశాలను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదని, సిటిజన చార్టుల ఏర్పాటు విషయంపైనా దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌తో మరింత పటిష్టం



పటాన్‌చెరు: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే గుజరాత్ నమూనా అభివృద్ధి చేసి చూపిస్తామని కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి పురుషోత్తంరూపాల అన్నారు. జనాతా ములాఖత్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగిలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా ముక్తకంఠంతో మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుతున్నారన్నారు. ఆయన హయాంలోనే దేశ ఖ్యాతి వెలుగొందుతున్నదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదరిక నిర్మూలన, ఆర్థిక ప్రగతికి ఎంతగానో తోడ్పాటునందిస్తున్నాయని చెప్పారు. పదికోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.వేల కోట్ల నగదు బదిలీ వ్యవసాయ రంగానికి ఎంతో ఊతం ఇచ్చిందన్నారు. మోదీ ప్రధానిగా ఎన్నికైన తరువాత అవినీతిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని పురుషోత్తంరూపాల తెలిపారు. దుబారాకు కళ్లెం వేయడంతోనే సంక్షేమ, అభివృద్ధి రంగాలు ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల్లో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకునేదని విమర్శించారు. ఆనాడు దేశ ప్రధానిగా ఉన్న రాజీవ్‌గాం?ధీ స్వయంగా కేంద్రం రూపాయి విడుదల చేస్తే గ్రామాలకు 15 పైసలు మాత్రమే చేరుతున్నాయని, ఈ మధ్యలో అవినీతిపరులే ప్రజల సొమ్మును నొక్కేస్తున్నారని చెప్పారని గుర్తుచేశారు. ప్రజల సొమ్ము అవినీతితో పక్కదారి పడితే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని వివరించారు. పథకం ఏదైనా నేరుగా లబ్ధిదారులకు చేరేలా విధాన రూపకల్పనతో నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మోదీ ప్రధాని అయిన తరువాత దేశంలో 9కోట్ల గ్యాస్ కనెక్షన్‌లు అందజేశారని తెలియజేశారు. దేశ సురక్షత కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఆత్మనిర్భర్ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఆయుధాలను తయారు చేసుకుంటున్నామని చెప్పారు. గతంలో ఆయుధాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ఎగుమతి చేసే అభివృద్ధి సాధించామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తెలంగాణను సైతం పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను బీజేపీ కార్యకర్తలు, నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో మరింత అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉందన్నారు.

# యాసంగి సీజన్ ముగిసినా అందని పెట్టుబడి సాయం




సంగారెడ్డి : యాసంగి సీజన్ ముగుస్తున్నా సంగారెడ్డి జిల్లాలోని కొందరు రైతు లకు రైతుబంధు సాయం అందనే లేదు. ప్రతీ సీజన్‌లో ఎకరాకు రూ. 5వేల చొప్పున ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు సంబంధించి ఇప్పటికీ కొందరు రైతులకు రైతుబంధు సాయం అందలేదు. జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో 3,82,000 మంది రైతులు వివిధ పంటలను సాగు చేశారు వీరిలో 3,28,010 మంది రైతులకు ప్రభుత్వం గతేడాది నవంబర్ నుంచి విడతలవారీగా రూ. 350.03 కోట్ల రైతుబంధు సాయం అందజేసింది. ఈ డబ్బులను రైతుల బ్యాంకుఖాతాల్లో జమ చేసింది. అయితే ఇంకా 60వేల మంది రైతులకు రైతుబంధు డబ్బులు జమకాలేదు. యాసంగి పంట సీజన్ మరో పక్షంలో ముగుస్తున్నందున తమకు రైతుబంధు రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుబంధు చెల్లిస్తున్నందున ప్రభుత్వం ఇతరత్రా రైతులకు అందే సాయం నిలిపివేసింది. దీంతో పెట్టుబడి సాయం అందని రైతులు విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వస్తున్నది. రైతుబంధు పంపిణీలో ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యమిస్తున్నది. ఎకరా నుంచి ఐదెకరాల లోపు ఉన్న రైతులకు తొలి ప్రాధాన్యంగా ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి ఐదెకరాల లోపు రైతులందరికీ డబ్బులు జమయ్యాయి. ఇటీవల కొందరు ఐదు ఎకరాల పైన భూమి ఉన్న రైతులకు కూడా రైతుబంధు అందింది. పది ఎకరాలు.. అంతకంటే ఎక్కువ ఉన్న రైతుల్లో చాలామందికి రైతుబంధు రాలేదు.

# అదనపు రుణాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి




సిద్దిపేట : జిల్లాలోని రైతులందరూ వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి పంట రుణాలకు అదనంగా రుణాలు మంజూరు చేయమని సంబంధిత బ్యాంకు ల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి సూచించారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు బ్యాంకుల నుంచి సరిపోను రుణాలు లభించక, ప్రైవేట్ అప్పుల బారిన పడి అధిక వడ్డీభారంతో నష్టపోతున్నారన్నారు. రైతులు వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి, పంట రుణాలకు అదనంగా రుణమార్పిడి రుణాలు మంజూరు చేయమని సంబంధిత బ్యాంకుల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ అప్పుల బారిన పడిన రైతులకు మొదటి ప్రాధాన్యతలో భాగంగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు ఇచ్చిందన్నారు. మన రాష్ట్రంలో ఒక్క బ్యాంక్ కూడా ఇలాంటి రుణమార్పిడి రుణాలు మంజూరు చేయలేదన్నా రు. రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం 269/2018 వేసి అవుసరమున్న రైతులందరికీ రుణాలు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు పొందారని తెలిపారు. ఇలాంటి రుణ మార్పిడి రుణాలు అవుసరమున్న జిల్లా రైతులందరూ వారి సంబంధిత బ్యాంకుల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, లక్ష్మయ్య, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం



జగిత్యాల : జిల్లాలోని పలు చోట్ల తెల్లవారు జామున ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూ డిన అకాల వర్షం కురిసింది. జిల్లాలోని జగిత్యాల రూరల్, వెల్గటూరు, బుగ్గారం, మల్యాల, మల్లాపూర్, ధర్మపురి తదితర మండలాల్లో వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా సగటున 7.81 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో బుగ్గారం మండలంలో 33.0 మిల్లీమీటర్లు, మల్యాలలో 36.0, గొల్లపల్లిలో 11.4, వెల్గటూరులో 10.6, జగిత్యాలలో 10.4, పెగడపల్లిలో 5.2, కొడిమ్యాలలో 5.2, మల్లాపూర్‌లో 4.2, ధర్మపురిలో 1.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సుమారు రెండు వేల క్వింటాళ్ల ధాన్యం తడిసినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అన్నదాతల కష్టం వర్షార్పనమైంది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం చేతికందకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల్లోకి భారీగా వర్షం నీరుచేరి కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచి మద్దగా మారాయి. కవర్ వేసి కప్పిన ఫలితం లేకుండా పోయింది. జరుగాల్సిన నష్టం జరిగిపోయింది. దీంతో అన్నదాతలకు తీరని నష్టం వాటిల్లింది. జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్థి, వంజరిపల్లి, నర్సింగాపూర్, కండ్లపల్లి, హన్మాజీపేట్, పొరండ్ల, అర్బన్ మండలం లోని ధరూర్, తిప్ప న్నపేట, మోతె తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవా లని బాధిత రైతులు కోరుతున్నారు. మండలంలో వేకువజామున ఉరుములు, ఈదురుగాలు లతో కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నీటి పాలు అయ్యింది. మల్యాల, తాటిపల్లి, లంబాడిపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొట్టుకుపోయింది. ధాన్యం కుప్పలపై కవర్లు కప్పినప్పటికీ వర్షానికి తడిసి ముద్దాయింది. అలాగే కోతదశలో ఉన్న ధాన్యం మొత్తం పంట చేలలోనే రాలిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అలాగే ముత్యంపేటలో పిడుగుపాటుకు సంత సుధాకర్‌రెడ్డి అనే రైతుకు చెందిన లక్ష రూపాయల విలువైన గేదే మృతి చెందిం ది. వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటిపల్లి కొనుగోలు కేంద్రంలో కొట్టుకుపోయిన, తడిసి న ధాన్యాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు తదితరులు పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేలు పరిహారం ఇవ్వాలన్నారు. మండల కేంద్రంలో ఉదయం కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. మం డల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 20 మంది రైతులకు సంబంధించిన 70 క్వింటాళ్ల ధాన్యం కొట్టుకపోయింది. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు గడిచినా కొనుగోళ్లు ప్రారంభించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జడ్పీటీసీ బాదినేని రాజేందర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## అంధత్వ నివారణకే
# కంటి వెలుగు..




ఎదులాపురం, : అంధత్వాన్ని నివారించేందుకే కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, నిబంధనల మేరకు కంటి పరీక్షలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బంగారిగూడ, సు భాష్‌నగర్, హమాలీవాడ, వైటీసీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఆన్‌లైన్ నమోదులో జరిగిన లోపాలు సరిచూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన మాట్లాడుతూ.. ప్రజలు ఎక్కువగా కంటి సమస్యలతో బాధపడుతున్నారని, దాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వంద రోజుల ఈ కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గం టల వరకు కచ్చితంగా క్యాంప్‌లో సిబ్బంది అందరూ ఉండాలన్నారు. కంటి పరీక్షల్లో రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లా ముందువరుసలో ఉండేలా కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు సలహాలు, సూచనలు చేశారు. ఈ క్యాంపులో మెడికల్ ఆఫీసర్లు సుజాత, పుణమ్, నరేందర్, ఆప్తమెట్రిక్ సౌందర్య, సీవోలు విష్ణు, నవీన్ కుమార్, సిబ్బంది తదితరులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ పరిశీలించారు. కంటి శిబిరానికి వచ్చిన వారి వివరాల నమోదు, పరీక్షల నిర్వహణ, తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, శివ కుమార్ రెడ్డి, ఎస్‌కే మహ్మద్, నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ట్రైనీ కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్ సందర్శించారు. కంటి పరీక్షల తీరును పరిశీలించారు. పరీక్షలు చేయించుకునే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె సూచించారు. పల్లెల్లో ఉచిత కంటి పరీక్షలపై చాటింపు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ఆమె వెంట మండల వైద్యాధికారి శ్యాంసుందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కరంజి(టీ) పంచాయతీలో కంటి వెలుగు శిబిరం కొనసాగుతున్నది. కరంజి(టీ), అనుబంధ గ్రామం రాజులవాడిలో రోజూ ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది కంటి వెలుగుపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. 200 మందికి పరీక్షలు చేశారు. 40 మందికి కళ్లద్దాలు అందజేశారు. 12 మందికి ప్రత్యేక కంటి అద్దాల కోసం ఆర్డర్ చేశారు. ఆపరేషన్ కోసం 30 మందిని గుర్తించారు. కంటి వ్యాధులకు సంబంధించి మందులు పంపిణీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సాయిప్రసాద్ వైద్య సిబ్బందికి సూచించారు. ఉమ్మడి మండలంలోని నార్నూర్, దాబా(కే) గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. దాబా(కే)లో ఎంపీడీవో సాయిప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది ఉన్నారు.

# చేరువైనా.. దూరంగానే సేవలు
## మూత్రపిండాల వ్యాధిగ్రస్థులకు తప్పని తిప్పలు




మంచిర్యాల : రక్తశుద్ధి కేంద్రాలు (డయాలసిస్ సెంటర్స్) మరిన్ని అందుబాటులోకి వచ్చినా బాధితుల ఇబ్బందులు తొలగడం లేదు. వ్యాధిగ్రస్థులు పెరుగుతుండటంతో మంచిర్యాల కేంద్రం 24 గంటలు సేవలు అందిస్తోంది. ఒకవైపు ఒత్తిడి, మరోవైపు పెరుగుతున్న బాధితులతో అవస్థలు పడుతోంది. దూరభారంతోపాటు ఇబ్బందులతో యాతన పడుతున్న రోగుల సౌకర్యార్థం మరో మూడు ఐదు పడకలతో కూడిన కేంద్రాలు (కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి) ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో బెల్లంపల్లి కేంద్రం సేవలను ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. మిగతా రెండు కేంద్రాల్లో ఇంకా పనులు పూర్తికాకపోడంతో మరికొద్దిరోజులు సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. వినియోగంలోకి వచ్చిన బెల్లంపల్లిలోనూ సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని, చికిత్స అందించేందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన వ్యాధిగ్రస్థులకు సేవలు చేరువైనా పొందలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని రక్తశుద్ధి కేంద్రాలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో సేవలు అందిస్తున్నాయి. పది పడకలతో కూడిన మంచిర్యాల కేంద్రాన్ని డిమేడ్ సంస్థ నిర్వర్తిస్తుండగా నూతనంగా ప్రారంభమైన బెల్లంపల్లి కేంద్రం అపెక్స్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. మరికొద్దిరోజుల్లో పాతవాటిని కూడా ఈ సంస్థ స్వీకరించి కొనసాగించనుంది. మంచిర్యాల కేంద్రం.. రోజు ఐదు షిఫ్టుల చొప్పున 50 మందికి రక్తశుద్ధి చేస్తుంది. ఇక్కడ దాదాపు 120 మంది బాధితులు తమ పేర్లు నమోదు చేసుకున్నా 104 మందికి సేవలందించే పరిస్థితి ఉంది. మిగతా వ్యాధిగ్రస్థులు చోటు కోసం ఎదురుచూస్తూ ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో సేవలు పొందుతున్నారు. ఈ కేంద్రానికి వచ్చే బాధితుల్లో 60 శాతానికి పైగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందినవారే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో రెండు కేంద్రాలు మంజూరు చేసినా ఇంకా అందుబాటులోకి తీసుకురాకపోవడంతో భారం పూర్తిగా మంచిర్యాలపై పడుతోంది. ఇటీవల బెల్లంపల్లి సిద్ధమైనా పూర్తిస్థాయి సేవలు అందడం లేదు. నిర్వాహకులు ఒకటి, రెండు షిఫ్టులతోనే సరిపెడుతున్నారు. ఈ మండలంలోనే 20 మందికి పైగా వ్యాధిగ్రస్థులు ఉన్నా అక్కడ సేవలు సరిగా అందడం లేదని మంచిర్యాలవైపే వస్తున్నారు. అయిదు పడకలతో కూడిన బెల్లంపల్లి రక్తశుద్ధి కేంద్రం నాలుగు షిఫ్టులు పనిచేస్తే బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే బాధితులకు దూరభారం తగ్గుతుంది. అక్కడి పర్యవేక్షకులు పలు కారణాలు చూపెడుతూ జిల్లా కేంద్రానికే వెళ్లాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. వ్యాధిగ్రస్థుల అవస్థల దృష్ట్యా సేవలను మెరుగు పరిచేందుకు చొరవ చూపాల్సిన అవసరముంది.

# పెన్‌గంగ తీరం.. అక్రమార్కులకు వరం



ఆదిలాబాద్ :ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దు పెన్‌గంగ నదీతీరం ఇసుక అక్రమాలకు అడ్డాగా మారింది. జల సంపదతో కళకళలాడే గంగమ్మ అక్రమార్కులు యథేచ్ఛగా జరుపుతున్న ఇసుక దందాతో నీళ్లు నిలవక వెలవెలబోతోంది. నదీతీర ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు(వీడీసీ) ఇటీవలే వేలం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యవ్యక్తులు ఈ టెండరును దక్కించుకొన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే తరలించేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్‌శాఖ పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రతి రోజు జైనథ్, బేల, భీంపూర్ మండలాల పెన్‌గంగ పరివాహక గ్రామాల నుంచి రోజుకు వందల కొద్దీ ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారు. తమకు అనువుగా ఉన్న స్థలాల్లో నిల్వ చేసుకుంటున్నారు. డొల్లార నుంచి మాండగడ వరకు జాతీయ రహదారిపై పక్కన ఉన్న చేలలో వందల కొద్దీ ఇసుక కుప్పలు నిల్వ చేసుకొన్నారు. అవసరమొచ్చినప్పుడల్లా ట్రాక్టర్లలో జేసీబీతో నింపుకొని విక్రయిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసినా పెన్‌గంగలో నీటి మట్టం పెరగలేదు. నదిలో ఇసుకను తవ్వడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. పెన్‌గంగ ఎడారిగా కనిపిస్తోంది. జిల్లాలో నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతూనే ఉంటాయి. ఇసుక కోసం పెన్‌గంగపై అందరి దృష్టి పడింది. వేలం కోసం ఆయా గ్రామాల్లో వీడీసీలు రూ.లక్షల్లో వేలం చేపట్టగా ప్రజాప్రతినిధులే ఇసుక వ్యాపారం చేసేందుకు ముందుకొచ్చినట్లు సమాచారం. పెన్‌గంగ తీర ప్రాంతాలైన బేల మండలంలోని సాంగిడిలో అక్రమార్కులు ఇసుక దోపిడీ చేస్తున్నారు. తాజాగా రెవెన్యూ అధికారులు ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నారు. మళ్లీ వ్యాపారులు ఇసుక రవాణా కొనసాగించడం గమనార్హం. జైనథ్ మండలం ఆకోలి, కోర్ట, కామాయి, డొల్లార, పెండల్‌వాడ, సాంగ్వి, కౌట, ఆనంద్‌పూర్‌లో భీంపూర్ మండలంలోని గుబిడి, అంతర్‌గావ్, వడూర్, తాంసి(కె) గ్రామాల్లో ఇసుక యథేచ్ఛగా సాగుతోంది. ఇసుక తవ్వకాలతో పెన్‌గంగలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. వాహనాలు వెళ్లేలా ఇదివరకే ఇక్కడ రహదారిని ఏర్పరచుకున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మైనింగ్‌శాఖ నిద్రావస్థలో ఉంది. ఒకటి రెండు కేసులు మినహా జరిమానాలు విధించిన దాఖలాలు కనిపించడం లేవు. జిల్లా వ్యాప్తంగా ఇసుక, మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఆ శాఖ పనితీరుపై ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

# ఏజెన్సీలో ఇంకా అందని రేషన్



ఆసిఫాబాద్, :జిల్లాలో సంకేతాల సమస్యలతో ఆన్‌లైన్‌లో కాకుండా పాతవిధానంలో కొనసాగుతున్న చౌకధరల దుకాణాల్లో ఇంకా బియ్యం పంపిణీ మొదలు కాలేదు. నెలాఖరు సమీపిస్తున్నా బియ్యం అందక లబ్ధిదారులు నిత్యం దుకాణాలకు వచ్చిపోతున్నారు. ఈ–పోస్ ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతున్న దుకాణాల్లో దాదాపు ఇప్పటికే బియ్యం పంపిణీ పూర్తయ్యింది. మరి తమకు ఎప్పుడిస్తారంటూ ఎదు రుచూస్తున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15 వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో రెండు మూడు నెలలుగా పంపిణీ సక్రమంగా జరగడం లేదు. కేంద్రం ఉచిత బియ్యాన్ని మరో ఏడాదికి పెంచింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తాము అందించే కోటాపై తర్జనభర్జనల అనంతరం వారం క్రితం ఒక్కో యూనిట్‌కు అయిదు కేజీల చొప్పున పంపిణీకి ఆదేశించింది. దీంతో ఆలస్యంగా పంపిణీ మొదలైంది. ఈ–పోస్ విధానంలో కొనసాగుతున్న 269 దుకాణాల్లో దాదాపుగా ఇప్పటికే బియ్యం పంపిణీ పూర్తి చేశారు. కానీ మాన్యువల్‌గా పాతవిధానంలో పంపిణీ చేస్తున్న 31 దుకాణాలకు ఇంకా పూర్తి స్థాయిలో బియ్యం సరఫరా కాలేదు. దీంతో ప్రధానంగా ఏజెన్సీ మండలాల్లోని లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో తొమ్మిది మండలాల్లోని కొన్ని మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సంకేతాలు రావడంలేదు. దీంతో వీటి పరిధిలోని 31 రేషన్ దుకాణాల్లో డీలర్లు మాన్యువల్‌గా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ దుకాణాల పరిధిలో 8594 రేషన్ కార్డులు ఉన్నాయి. వాటిలో 29,912 మంది లబ్ధిదారులున్నారు. వీరి కోసం నెల కోటా 1698.25 క్వింటాళ్ల బియ్యం అవసరం అవుతాయి. ఈ దుకాణాలకు బియ్యం కేటాయింపునకు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచిఆర్‌వోలు సకాలంలోజిల్లా కార్యాలయానికి రాకపోవడంతో బియ్యం సరఫరాకాలేదు. రెండు రోజులుగా సరఫరా మొదలు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం ఇంకా దుకాణాలు తెరవలేదు. దీంతో లబ్ధిదారులు నిత్యం దుకాణాల చుట్టూ తిరుగుతూ నిరాశపడుతున్నారు. ఈ నెల 30 వరకే పంపిణీకి గడువు ఉంది. జిల్లాలో 31 రేషన్ దుకాణాల్లో మాన్యువల్‌గా బియ్యం పంపిణీ చేస్తున్నాం. ఈ నెల ఆ రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలో ఆర్‌వోలు రావడంలో కాస్త ఆలస్యం జరిగింది. రెండు రోజులుగా సరఫరా మొదలైంది. డీలర్లు వెంటనే బియ్యం పంపిణీ చేయాలని సూచించాం.

# ఆదర్శం.. రూ.1కే అంత్యక్రియల పథకం




కరీంనగర్ :కరీంనగర్ నగర పరిధిలో పేదలు, అనాథలు ఎవరు చనిపోయినా సరే నగర పాలిక ద్వారానే రూ.1తో దహన సంస్కారాలు చేస్తున్నారు. 'రూపాయి' పథకాన్ని 2019 జూన్ 15న ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. స్థానికేతరుల ప్రయోజనార్థం కొత్త సంస్కరణ చేపట్టారు. నగర నివాసి అయి ఉండి తెల్లకార్డు, ఆధార్‌కార్డుతో నగర పాలికకు రూపాయి చెల్లిస్తే అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఒక్కో అంత్యక్రియకు నగరపాలక రూ.10 వేలు గుత్తేదారుకు చెల్లిస్తోంది. వీరితోనే శ్మశానవాటికలో దహనం, ఖననం చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయిస్తారు. ఆయా మతాలు, ఆచారాలకు అనుగుణంగా దహన సంస్కారాలు నిర్వహిస్తారు. వీధుల్లో ఎవరూ చనిపోయినా సరే బాధిత కుటుంబ సభ్యులు స్థానిక కార్పొరేటర్, శానిటేషన్ జవాన్ దృష్టికి తీసుకెళ్తే ఒక రూపాయి తీసుకొని రసీదు ఇస్తారు. అప్పుడు ఆ గుత్తేదారు ఆయా మత సంప్రదాయాల ప్రకారం దహన సంస్కారాలు పూర్తి చేసే ప్రక్రియ మొదలవుతోంది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా రూ.1కే అంత్యక్రియలు నగరపాలక చేపడుతోంది. రెండేళ్లుగా పరిశీలిస్తే 1,413 దహన సంస్కారాలు నిర్వహించింది. అంతకుముందు 1,255 మందికి ఆఖరి సఫర్ అందించారు. కొవిడ్ సమయంలో అయినవారు చనిపోయిన సరే కనీసం దగ్గరికి వచ్చి చూడని సమయంలో కూడా నగరపాలక ముందుండి భేష్ అనిపించుకుంది. ఆ సమయంలో 353 శవాలకు కొవిడ్ నిబంధనల ప్రకారం దహన సంస్కారాలు చేశారు. అంతిమయాత్ర, దహన సంస్కారాలు చేసేందుకు నగర పాలక సంస్థ ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తోంది. పథకం ప్రారంభించిన మూడేళ్ల వరకు ఒక్కొక్కరికి రూ.8 వేలు చొప్పున ఇవ్వగా గతేడాది ఏప్రిల్ నుంచి రూ.10 వేలు ఇస్తున్నారు. ఇందుకు సాధారణ నిధులు రూ.90 లక్షలు కేటాయించారు. దహన సంస్కారాలు చేసేందుకు కావాల్సిన వస్తువులన్నీ సదరు గుత్తేదారు తీసుకొచ్చి కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు. నగరపాలక రెండు వాహనాలు అంతిమయాత్ర కోసం అందుబాటులో ఉంచింది. ఫ్రీజర్లు కూడా ఉండగా నిర్వహణ లేకపోవడంతో మూలనపడ్డాయి. హిందూ సంప్రదాయం ప్రకారం నిర్వహించే అంత్యక్రియలకు 500 కిలోల కర్రలు, ఐదు లీటర్ల కిరోసిన్ లేదా సరిపడా ఇంధనం, పాడే, నాలుగు దప్పులు, ఇతర వస్తువులు ఉంటాయి. ముస్లింలకు అయితే గుంత తవ్వడం, కఫాన్ సెట్, మ్యాట్, పూలు ఇతర సామగ్రి ఉంచుతారు.

# వరి పైరుపై తెగుళ్ల పంజా!



ఎల్లారెడ్డిపేట: పంట వేసింది మొదలుకొని చేతికందే వరకు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారు. యాసంగిలో పంటల సాగుకు శ్రీకారం చుట్టిన ప్రారంభంలోనే చుక్కెదురవుతోంది. జిల్లాలో వరి వేసిన తొలి 15 రోజుల్లోనే పంటకు ఆకుముడుచు పురుగు(లీఫ్ రోలర్) విస్తరిస్తుండగా, మొగి పురుగు ఉద్ధృతమవుతోంది. రెండు రకాల తెగుళ్లు పంజా విసురుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పురుగు మందుల పిచికారీకి అధిక వ్యయం చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. మెట్ట ప్రాంతమైన జిల్లాలో అత్యధికంగా బోర్లు, బావులపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ఆంక్షలను ఎత్తివేయడంతో యాసంగి సీజన్‌లో మొత్తం 1,73,600 ఎకరాల్లో వరిసాగు చేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. భూగర్భజలాల వృద్ధి చెందడంతోపాటు నీటి వనరులు జలకళ సంతరించుకోవడంతో సాగు నీరు సమృద్ధిగా లభిస్తోంది. దీంతో రైతులు ఎప్పటిలాగే ఈసారి కూడా వరి సాగుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అత్యధికంగా ఇల్లంతకుంట మండలంలో 24 వేల ఎకరాల విస్తీర్ణంతో జిల్లాలో మొదటి స్థానంలో నిలువనుండగా, అత్యల్పంగా రుద్రంగి మండలంలో 3,400 ఎకరాల్లో వరి వేయనున్నారు. 19 వేల ఎకరాల విస్తీర్ణంతో తంగళ్లపల్లి, రెండో స్థానంలో ముస్తాబాద్ మండలం ఉండనున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 1.5 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయి. వరి పంటలో సల్ఫైడ్ ఇంజూరీతోపాటు మొగి పురుగు, ఆకుముడుచు పురుగులు వ్యాప్తి చెందుతున్నాయి. వాతావరణంలో మార్పుల వల్ల తెగుళ్లు సోకుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. మొగిపురుగు ఉద్ధృతితో పైరులో మువ్వ ఎండిపోయి బియ్యం గింజ పరిమాణంలో లార్వా వ్యాపిస్తోంది. దీనివల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయే ముప్పు ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శిబిరాల్లో తాగునీరు,
# విద్యుత్తు సౌకర్యం కల్పించండి



తిమ్మాజిపేట, : కంటి వెలుగు కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్తు క్రమం తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. ఉన్న అధికారులు,
వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఎలాంటి సమస్యలున్నా.. వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని వివరించారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం తో పాటు వారు కేంద్రాల వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకునేలా చొరవ చూపాలన్నారు.

# వానరాలకు కు.ని. శస్త్ర చికిత్సలు



ఖమ్మం : అడవుల్లో నివాసం ఉండే వానరాలు రానురాను గ్రామాలు, పట్టణాలు, నగరాల్లోకి రావడం ఎక్కువైంది. పంటలను నాశనం చేయటంతో పాటు ఇప్పుడు ఇళ్ల చుట్టూ ఉండి ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వీటి బాధ తట్టుకోలేక కొంతమంది కోతులు పట్టే వాళ్లను తెచ్చి బయటకు తరలించినప్పటికీ అవి తిరిగి వస్తున్నాయి. వీటి సంఖ్యను నియంత్రించడం కష్టమైపోతున్న తరుణంలో సంతతిని తగ్గించేందుకు అటవీశాఖ ప్రయత్నాలు చేస్తోంది. వన్యప్రాణుల్లో భాగమైన వానరాల నియంత్రణ కోసం ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ సమీపంలోని చికోలిలో 'వానరాల సహాయక పునరావాస కేంద్రాన్ని' ఏర్పాటు చేశారు. ఇందులో శిక్షణ పొందిన నిపుణులతో కోతులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించి తిరిగి ఆయా ప్రదేశాల్లో విడిచిపెట్టేందుకు ప్రత్యేక కేంద్రాన్ని నెలకొల్పారు. ఈ ప్రాంతాలకు చెందిన స్థానిక సంస్థలు వీటిని అక్కడకు తరలించి వాటి జనాభాను నియంత్రించే అవకాశం ఉంది. జిల్లా అటవీ, పశు సంవర్ధకశాఖలు దీనిపై విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అడవుల బయట సుమారు 30 వేలకు పైగా కోతులు ఉన్నట్లు అధికారుల లెక్కల్లో తేలింది. స్థానిక సంస్థలైన నగరపాలకాలు, పురపాలకాలు, గ్రామ పంచాయితీలు వానరాల కుటుంబ నియంత్రణకు అయ్యే ఖర్చును భరించాల్సి ఉంటుంది. ఇందుకు ఒక్కో కోతికి రూ.865 చొప్పున అటవీశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. వీటిలో రూ.300 శస్త్ర చికిత్సకు,మందులు, ఆహారం ఖర్చులు రూ.245, సేవా రుసుము రూ.60, పరిపాలన రూ.60, తిరిగి కేంద్రాలకు రవాణా చేసేందుకు రూ.200 కలిపి మొత్తం రూ.865 చెల్లించాలి. వానరాన్ని బంధించి, పునరావాస కేంద్రానికి తరలించేందుకు అయ్యే అదనపు ఖర్చులను కూడా స్థానిక సంస్థలే భరించాల్సి ఉంటుంది. ఖమ్మం జిల్లాలోని స్థానిక సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోతుల బారి నుంచి బయటపడాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి.వేణుమనోహర్‌రావు తెలిపారు. అడవుల బయట ఉన్న వాటికి మాత్రమే ఈ అవకాశం ఉంటుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**